# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.07.10.2025.**

## వాల్మీకి మహర్షి జయంతి సందర్భముగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు

ది.**07.10.2025**వ తేదీన వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మరియు పోలీస్ అధికారులతో కలిసి పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగాపోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ.... వాల్మీకి మహర్షి ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యంను సంకలనం చేసినారని, యుగాలు మారినా చెక్కుచెదరని కుటుంబ విలువలు, ధర్మం, మానవ సంబంధాలను బోధించే ఉన్నతమైన ఆదర్శ కావ్యంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి సమాజానికి అందించారు. వేటగాడు రత్నాకరుడు, మహర్షి వాల్మీకిగా మారిన వృత్తాంతం మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరు అని నిరూపించింది. ఈ మహనీయుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ధర్మబద్ధంగా, ముందుకు సాగాలి. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకోవాలని మరియు ధర్మబద్ధంగా జీవించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారితో పాటు పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్ని వాల్మీకి మహర్షి గారి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

*  *  *